క్లుప్తంగా

10న సీపీఐ నేతల సమావేశం

కొయ్యూరు: మండలంలోని అంతాడ గ్రామంలో ఈనెల 10న సీపీఐ మండల సమితి సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు చెప్పారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

పాడేరు రూరల్: మండల కేంద్రంలో కొలువై ఉన్న అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను పాడేరుకు చెందిన హిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమ పూజలు జరిపారు. శ్రీనాథు, మణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు మరమ్మతుకు చేయూత



గ్రామస్తులకు మెటీరియల్ అందజేస్తున్న జమాల్‌ఖాన్

చింతూరు: మండలంలోని చట్టిలో తాగునీటి బోరు మరమ్మతుకు స్థానిక జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించింది. తాగునీటి బోరు పాడవడంతో తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను బుధవారం గ్రామస్తులు ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందించి రూ.18 వేల విలువైన సామగ్రి అందజేశారు. గ్రామస్తులు ముత్తయ్య, రామారావు, సాల్మన్‌రాజు, జాఫర్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగునకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ పారిశుధ్యం మెరుగునకు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

నేడు మండల సమావేశం

హుకుంపేట: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యలయంలో ఎంపీపీ కూడ రాజుబాబు అధ్యక్షతన గురువారం మండల సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఉదయం 10:30లకు సమావేశం ప్రారంభం కానున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చింతూరు: లేబర్‌కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్ కోరారు. బుధవారం చింతూరులో జరిగిన శానిటేషన్ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు, హక్కులను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్ స్కూల్ శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మాస్కులు, గ్లౌజులు, బూట్లు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సురేష్, జయలక్ష్మి, కుమారి, విజయ, రుక్మిణి, లక్ష్మి పాల్గొన్నారు.

బాలికల వ్యక్తిగత భద్రత అందరి బాధ్యత



మాట్లాడుతున్న మహిళ పోలీస్ సాయి కుమారి

వి.ఆర్.పురం: మండలంలోని గొల్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికలు, తల్లిదండ్రుల సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా పోలీసు సాయి కుమారి మాట్లాడుతూ కిశోర బాలికల వ్యక్తిగత భద్రత మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల చట్టరీత్యా నేరమని, వాటికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బాలికలు ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. అంగన్వాడీ టీచర్ భవాని. బుక్ కీపర్ రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం



రాళ్లు తేలిన బడ్డిగుమ్మి రహదారి



చోటముఖిపుట్టు వంతెన వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై గొయ్యిలో చేరిన వర్షపు నీరు

- గ్రామాల్లో రాళ్లు తేలిన, గోతుల దారులతో ఇక్కట్లు
- ప్రమాదాల బారిన వాహనచోదకులు
- కొత్తపాలెంలో తాగునీటి ఎద్దడి
- కలుషిత గెడ్డ నీటితో ప్రబలుతున్న రోగాలు
- పట్టించుకోని అధికారులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రం **నుంచి పెదబయలు** వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన **మార్గంలో చోటముఖిపుట్టు** గ్రామ సమీపంలో ఉన్న **వంతెన వద్ద భారీ** గొయ్యి ఏర్పడింది. ఈ మార్గంలో **ప్రతి రోజు వందలాది** వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన వద్ద గొయ్యితో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వరపు నీరు నిండిపోయి ఉంది. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం తప్పదు. ప్రతిరోజు వాహనదారులు భయం భయంగా ప్రయాణం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా గొయ్యి ఏర్పడి ఉన్నప్పటికి ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలికంగా గొయ్యిను పూడ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఈ ప్రాంతం కోతకు గొయ్యి యధావిధిగా దర్శనమిస్తోంది. వర్షపునీరు చేరడంతో ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వాహనచోదకులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో చొటముఖిపుట్టు వంతెన వద్ద ఎనిమిది ప్రమాదాల జరిగాయని, ఇందులో స్వల్ప **గాయాలతో వాహనచోదకులు బయట పడ్డారని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాహనదారులకు ప్రాణనష్టం జరగకముందే గొయ్యిను శాశ్వతంగా పూడ్చాలని కోరుతున్నారు.**

పాడేరు రూరల్: మండలంలో నలుగు పంచాయితీ పరిధిలోని బడ్డిగుమ్మి గ్రామ రహదారి అధ్వానంగా మారింది. గ్రామంలో రహదారి రాళ్ల తేలి, గోతులతో నిండి ఉంది. పూర్తిస్థాయిలో రహదారి లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు సన్యాసిరారావు, కిరణ్, అప్పారావు తదితరులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దారి అంతా కోతకు గురై, రాకపోకలకు మరింత ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



గెడ్డ నుంచి నీటిని తీసుకువస్తున్న మహిళలు



కొత్తపాలెంలో నిరుపయోగంగా తాగునీటి బావి

గెడ్డనీరే శరణ్యం

పాడేరు రూరల్: మండలంలో వంట్లమామిడి పంచాయతీ **కొత్తపాలెం** గ్రామంలో తాగునీటి సమస్య **తాండవిస్తోంది.** గ్రామంలోని తాగునీటి బావి నిరుపయోగంగా **మారింద**ని రాజులమ్మ, కొండబాబు, **రాజుబాబు, శ్రీను** తదితరులు ఆవేదన వ్యక్తం **చేస్తున్నారు. తాగునీటి** సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. గత్యంతరం లేక గ్రామానికి సుదూరంలో ఉన్న ఊటగెడ్డ నుంచి నీరు తీసుకురావాల్సిన దుస్థితి నెలకొందని చెబుతున్నారు. గెడ్డలోని కలుషిత నీటి వినియోగంతో రోగాలు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో తేజరత్నం మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి పనులపై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

అరకు ఎంపీకి కృతజ్ఞతలు

అరకులోయటౌన్: అరకులోయలోని రైల్వే రిక్వెస్ట్ స్టేజీలో విశాఖ-కిరోండోల్ ప్యాసింజర్ రైలు నిలిచేలా ప్రయత్నించి సాధించిన అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజారాణికి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, నాయకులు, ఆటో కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యలింగం మాట్లాడుతూ రిక్వెస్ట్ స్టేజీలో ప్యాసింజర్ రైలు ఆపడం వలన ఎంతోమంది ఆటో కార్మికులకు జీవనోపాధి ఉంటుందన్నారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించి రిక్వెస్ట్ స్టేజీ తీసుకురావడం గొప్ప విషయంగా అభివర్ణించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమిడి అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, డుంబ్రిగుడ జెడ్పీటీసీ, ఎంపీపీలు చటారి జానకమ్మ, బాక ఈశ్వరి, సర్పంచ్ రాధిక, శారద, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుడివాడ ప్రకాష్, నాయకులు కిరణ్, సాంబ, రాజ్‌కుమార్, రామారావు, బాలరాజు, ప్రసాద్, చిరంజీవి, కొండలరావు, కృష్ణ, సల్మాన్‌రాజ్, జగ్గునాయుడు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యనారాయణ స్వామి తిరుకల్యాణం

ఎటపాక: తోటపల్లి గ్రామంలో రమా సహిత సత్యనారాయణ స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం గురువారం జరగనుంది. గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్వామి వారి కల్యాణం అర్చక స్వాములు గొట్టుపుళ్ల చెన్నకృష్ణమాచార్యులచే వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

విప్లవ వీరుడికి ఘన నివాళి



అనంతగిరిలో అల్లూరి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ నీలవేణి, తదితరులు



కొయ్యూరులో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రమేష్, నేతలు



రంపచోడవరంలో మాట్లాడుతున్న నాయకులు



రాజవొమ్మంగిలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ, ఎస్ఐ తదితరులు



చింతపల్లిలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అనూషాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసరావు తదితరులు



గూడెంకొత్తవీధిలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



అడ్డతీగలలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తణుకు వెంకటరామయ్య, నేతలు



డుంబ్రిగుడలో అల్లూరి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువత



అల్లూరి,గాం గంటందొర,మల్లుదొర విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఎటపాకలో అల్లూరికి నివాళులర్పిస్తున్న సీపీఐ ఎంఎల్ నేతలు



వి.ఆర్.పురంలో అల్లూరి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అనంతగిరి(అరకులోయటౌన్): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి జిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. వాడవాడలా అల్లూరి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు మాట్లాడుతూ అల్లూరి పోరాటం చిరస్మరణీయమన్నారు. బ్రిటీష్ పాలకుల అరాచకాలను అణిచి, భారత స్వాతంత్ర్య సంగ్రామం కోసం ప్రాణాలను అర్పించిన అల్లూరి పోరాటం శ్లాఘనీయమన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. నేటి యువత అల్లూరి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విప్లవ వీరుడి పోరాట పటిమను ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఆదివాసీల హక్కులు, చట్టాలను హరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని, వాటిని కట్టడి చేసేందుకు గిరిజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. అనంతగిరిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నీలవేణి, ఎంపీడీవో ఎ.వి.వి.కుమార్, నాయకులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో అల్లూరి యువజన సేవ సంఘం నాయకులు సూర్యప్రకాశ్, నవసూర్య, కిరణ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషాదేవి, ఎంపీడీవో శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గణబాబు, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలి , సీనియర్ అసిస్టెంట్ రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మంప అల్లూరి స్మారక మందిరంలో ఎంపీపీ బడుగు రమేష్ అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజేంద్రపాలెంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, సర్పంచ్ పీటా సింహాచలం, ఏపీ ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు ఉమామహేశ్వరరావు, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతల్లి, బీజేపీ నాయకులు సురేంద్రమోహన్, శాంత కుమారి, పరమేశ్వరరావు, పరుశరామరాజు, శ్రీనివాస్, నాని పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు బలరాం, కల్యాణి, బాలయ్య, నారాయణరావు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో పీవైఎల్ జిల్ల కార్యదర్శి వాసు , సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర నాయకురాలు టాన్యా , లచ్చిరెడ్డి, దూలయ్య, అశోక్, లిగారెడ్డి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తణుకు వెంకటరామయ్య, కార్య నిర్వాహక కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు దాడి చేసిన నాటి పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అల్లూరి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు .

ఎటపాక: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకులు సాయన్న, భీమరాజు, వీరమరాజు, సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు, ఎస్ఐ నరసింహమూర్తి, ఎంఈవో సూరయ్యరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఆదివాసీ సంఘం నాయకుడు అప్పన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పిట్టా రామారావు, వెంకటరమణ, గంగరాజు, రవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి



సమావేశంలో పాల్గొన్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎంపీపీ, అధికారులు

జి.మాడుగుల: మండలంలోని ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ లంబోరి అప్పలరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అప్పలరాజు అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.మండలంలో అధికారులతో శాఖ పరమైన సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పనిదినాల్లో మండల స్థాయి అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉండి గిరిజనులకు సేవలందించాలని వారు కోరారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. మండల పరిషత్ సమావేశానికి కొంతమంది అధికారులు రాకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. డోలీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని వారు కోరారు.ఆర్అండ్‌బీ రోడ్లల్లో తుప్పలు పెరిగి ప్రమాదాలకు నిలయాలు మారాయని వాటిని తొలగించడానికి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండల పరిషత్ వంటి సమావేశాలకు హాజరు కాని మండల స్థాయి అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. అధికారులు సమావేశాలకు వచ్చేటప్పుడు పూర్తి సమాచారంతో హాజరుకావాలని వారు సూచించారు. ఎంపీడీవో డేవిడ్‌రాజ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్ఐ షణ్ముఖరావు, ఏవో పాత్రుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, పీఆర్ ఏఈ మాణిక్యం, సీడీపీవో సువర్ణమ్మ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతన్న ఏవో నీలవేణి

డుంబ్రిగుడ: అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు తమ వివరాలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నీలవేణి అన్నారు. మండల కేంద్రంలోని రైతు కేంద్రంలో బుధవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రంలో సంబంధిత పత్రాలు. ఆధార్ 1బి పట్టా, ఆధార్ లింక్ ఫోన్ నంబర్, అకౌంట్ జెరాక్స్‌తో కూడిన పత్రాలను వ్యవసాయ ఉద్యానవన సహాయకులకు అందజేయాలని సూచించారు. ఈనెల 19వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న అమ్మవారి జాతర



మోదకొండమ్మ ఆలయం

ముంచంగిపుట్టు: మండలంలో కిలగాడ పంచాయతీ కేంద్రంలోని వరాల మోదకొండమ్మ జాతరను ఈ నెల 10న వైభవంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు పి.సురేష్, జి.సింహాచలంలు తెలిపారు. ఏటా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ జాతర జరుగుతుందని, సరిహద్దు గిరిజన గ్రామాలను నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతర సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సర్పంచ్ శివశంకర్, ఆలయ ధర్మకర్త రాజయ్య, కోశాధికారి బి.చంద్రుపడాల్, గ్రామ పెద్దలు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సండే స్కూల్ టీచర్లకు శిక్షణ



టీచర్లకు శిక్షణ ఇస్తున్న పాస్టర్లు

ఎటపాక: మండలంలోని మేడువాయిలోని ఏసుక్రీస్తు సియోను మినిస్ట్రీస్ చర్చిలో సండే స్కూల్ టీచర్లకు బుదవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరు పాస్టర్ దాస్ టీచర్లకు పలు విషయాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భావితరాలు బాగుండాలంటే నేటి యువత, చిన్నారులు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నారు.

యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. బాగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారులకు కథలు నేరిృంచే విధానంపై కూడా శిక్షణ ఇచ్చారు. పాస్టర్ నవీన్ లాజరస్, హెప్సిబా, జాన్, శ్రీజ, మేరి, సరిత, రవికాంత్, తిమోతి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

మారేడుమిల్లి (రంపచోడవరం): ఎన్నికల హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని రంపచోడవరం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ బీసీ అధ్యక్షుడు బొడ్డేటి గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణరెడ్డి చెప్పారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఒక్క పథకం అమలుచేయలేదన్నారు. మండలంలోని కుట్టు మిషన్ల పంపిణీలో అవకతవకలు జరిగినట్టు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం స్కీమ్‌ల ప్రభుత్వం కాదని, స్కామ్‌ల ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.నాయకులు కాసగాని సురేష్‌గౌడ్, టేకుమూడి సత్యనారాయణ, నాగబాబు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



జి.మాడుగులలో పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి, ఎంపీపీ అప్పలరాజు

జి.మాడుగుల/కొయ్యూరు: జి.మాడుగులలో గిరిజన రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ లంబోరి అప్పలరాజు బుధవారం అందజేశారు. ఎంపీడీవో డేవిడ్‌రాజ్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్ఐ షణ్ముఖరావు, ఏవో పాత్రుడు, పాల్గొన్నారు. కొయ్యూరులో ఏవో ఉమాదేవి తదితరులు రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఏఈవో సత్యనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గూడెంకొత్తవీధి: మండలంలోని జర్రెల పంచాయతీలో వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి రీమల బాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ పేరుతో గెలిచి, పార్టీని నమ్మకద్రోహం చేసిన వారి వల్ల వైఎస్సార్‌సీపీకి ఎటువంటి నష్టం లేదన్నారు. జర్రెల సర్పంచ్ నాగరాజు పార్టీని వీడిన విషయంపై నాయకుడు బాలకృష్ణ విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీకి ద్రోహం చేసి, పార్టీని వీడిన వారు తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ వెంటే గిరిజనం ఉన్నారని, పార్టీ మరింత బలోపేతానికి తామంతా కృషి చేస్తామన్నారు. నాయకులు చిన్నబ్బాయి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.